www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 05 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

## గత పదేళ్లలో విద్యావ్యవస్థ

# అధ్వాన్నం



- రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలు నమ్మొద్దు
- విద్యార్థులతో చిట్చాట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థినీ విద్యార్థులు చదువుల్లో ఉన్నతంగా రాణించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో డ్రాపవుట్స్‌ను తగ్గించడంలో ముఖ్యంగా యువత కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మంచిర్యాల నుంచి శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు తరలివచ్చి సీఎం ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం కి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న నిర్ణయం, స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా మార్పు, స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు వంటి పలు అంశాలను తెలిపారు. డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి యువజన సంఘాలు చొరవ చూపాలని, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడొద్దని కోరారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మొద్దని, విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని హితవు చెప్పారు.



## అధ్యక్ష సమరానికి

# అమెరికా సిద్ధం

- నేడు అగ్రరాజ్యంలో మొదలు కానున్న ఎన్నికలు
- ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ
- ఫలితాల్లో స్వల్ప తేడానే ఉంటుందన్న విశ్లేషకులు

న్యూయార్క్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమొక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు.ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమొక్రట్లు ఉన్నారు. డెమొక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నెట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను

2 లో



# ఆదివాసీలకు అండగా ఉంటాం

- గత పదేళ్లలో కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- ఝార్ఖండ్ లో అధికారం మాదే
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ

రాంచీ,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగు తోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తన దైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార?ం డ్లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అ నాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజ మెత్తారు. ఆనాడు ఝార?ండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పు డు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఝార?ండ్లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటు దారులను అడ్డుకొనేందుకు తగిన చర్య లు

2 లో



# పూర్తికాలం సీఎం రేవంత్ రెడ్డే..

- ఇంకా నాలుగేండ్ల ఒక నెల వరకు ఆయనే ముఖ్యమంత్రి
- ప్రతిపక్షాల ఆరోపణలు టీ కప్పులో తుఫాన్ లాంటివి
- మా ఇంట్లో ఈడీ, ఐటీ సోదాల వివరాలు వెల్లడించాలి.
- యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారులను ఎంపిక చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక

2 లో

# ప్రజలపై భారం పడకుండానే ఆదాయం పెంచాలన్న భట్టి విక్రమార్క

- జాయింట్ వెంచర్లలో వివాదాలను పరిష్కరించి ఆదాయం పెంచాలని సూచన
- నగరం వెలుపలకు తరలి వెళ్లే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించాలన్న డిప్యూటీ సీఎం



హైదరాబాద్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ ఆదాయం పెంపుపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలపై భారం పడకుండానే ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈరోజు సమావేశమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాయింట్ వెంచర్లలో వివాదాలను పరిష్కరించి ఆదాయం పెంచాలని సూచించారు. ఇందుకోసం ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.తమకు ప్రోత్సాహకాలు అందిస్తే నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకు వెళతామని వివిధ పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారని, అదే జరిగితే నగరంలో కాలుష్యం కూడా తగ్గుతుందన్నారు. కాబట్టి వారి విజ్ఞప్తులను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట పరిశ్రమలను స్థాపించుకునేలా ప్రోత్సాహకాలు ఉండాలన్నారు.

# అధ్యక్ష సమరానికి అమెరికా సిద్ధం

వెల్లడించారు. ట్రంప్ – హారిస్ల మధ్య హెూరాహెూరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గ మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్ నకు ఎలక్టోరల్ కాలేజ్లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్సలెంట్స్ ట్రంప్ నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హెూరాహెూరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ లెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్ను విడుదల చేశారు. అమెరికా సిద్ధం దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్ నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్ స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు. హారిస్కు మిషిగన్, విస్కాన్సిన్లో ఆధిక్యం చూపుతు న్నట్లు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. నవంబర్ 5న పోలింగ్ జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిషు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. ఎన్నికల పక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించారు. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉందని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు. ఇక్కడ స్థిరపడిన వారికి ఇంగ్లిష్ తెలిసినప్పటికీ మాతృ భాషలో అందుబాటులో ఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అయితే, భారత్లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల పక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా.. ఎన్నికల పక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సమయం, కౌంటింగ్ పక్రియకు ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.

# ఆదివాసీలకు అండగా ఉంటాం

తీసుకుంటామని ప్రధాని మోదీ హా మీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార?ండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం–కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝార?ండ్లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్బాస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

# పూర్తికాలం సీఎం రేవంత్ రెడ్డే..

ఖమ్మం,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ పార్టీ నేతృత్వంల ఏర్పడిన తెలం గాణ ప్రభుత్వానికి పూర్తి కాలం ముఖ్యమం త్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మరో నాలుగు సంవత్సరాల ఒక నెల కాలం ఆయన ముఖ్యమంత్రిగా ఉం టారని వెల్లడించారు. ఆ తర్వాత మళ్లీ సీ ఎంపై అధిష్ఠానం చూసుకుంటుందని చె చెప్పారు. ప్రతిపక్షాల ఆరోపణలు టీ కప్పులో వ్యాఖ్యలు తుఫాన్ లాంటివి కొట్టిపారేశారు. ఖమ్మం పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలు, ఇం దిరమ్మ ఇండ్ల వివరాలు తదితర అ శాలపై ఆయన వ్యాఖ్యానించారు. ఇందిర మ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్ ను రూపొం దించామని మంత్రి శ్రీనివాసరెడ్డి పార్టీలకు, కులాలకు అతీతంగా మండలం గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం ర దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్లో రూ.71 వేలు, అర్బన్లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయాయని, వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హావి? ఇచ్చారు.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు లోకాయుక్త నోటీసులు



కర్ణాటక,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లోకాయుక్త నోటీసులు ఇచ్చింది. ముడా (మైసూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) కుంభకోణం కేసులో ఈ నెల 6న విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. తనకు లోకాయుక్త పోలీసుల నుంచి నోటీసులు అందినట్లు సీఎం సిద్ధరామయ్య కూడా వెల్లడించారు. తాను నవంబర్ 6న లోకాయుక్త పోలీసుల ఎదుట విచారణకు హాజరవుతానన్నారు. ఈ కేసులో ఆయన భార్య పార్వతిని లోకాయుక్త పోలీసులు అక్టోబర్ 25న ప్రశ్నించారు. బుధవారం ఉదయం లోకాయుక్త ఎదుట హాజరు కావాలని నోటీసులు ఇచ్చామని లోకాయుక్త సీనియర్ అధికారి ఒకరు పీటీఐకి తెలిపారు. సిద్ధరామయ్య భార్య పార్వతి సోదరులు కొంత భూమిని కొనుగోలు చేసి ఆమెకు బహుమతిగా ఇచ్చారు. ఈ భూమి వివాదంలో ఉండటంతో పోలీసులు సెప్టెంబర్ 27న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# బీసీ కుల గణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు..

# ఛైర్మన్గా రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావు




హైదరాబాద్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల గణనకు ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు కమిషన్ ఛైర్మన్గా నియమితులయ్యారు. ఈ కమిషన్ నెల రోజుల్లో నివేదిక సమర్పించాలి. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కమిషన్ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయడానికి ఈ బీసీ కుల గణన కీలకం కానుంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావు..ఈ కమిషన్కు ఛైర్మన్గా వ్యవహరిస్తారు. నెల రోజుల్లోగా దీనిపై నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది..ప్రభుత్వం. హైకోర్టు ఆదేశాల మేరకే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన.. ఈ నెల 6నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు..ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్కు..చైర్మన్తో పాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. నిబంధనల ప్రకారం కుల గణన చేసే అధికారాలు ఈ కమిషన్కు మాత్రమే ఉంటాయి.కులగణనపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్రెడ్డి..రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కోర్టు తీర్పులను అనుసరించాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని చెప్పారు. మరోవైపు రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో ఈ సర్వే ఆధారంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు..టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..

## మద్యం తాగి రోడ్డుపై రచ్చ చేసిన ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు.. అరెస్ట్



హైదరాబాద్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : మద్యం తాగి వాహనం నడుపుతున్నారా అని ఆరా తీసేందుకు చేసిన డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ తీసుకోవడానికి నిరాకరించిన ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం తెల్లవారుజామున బంజారా హిల్స్‌లో రోడ్ నంబర్ 2 వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. పీ సిద్దార్థ్, అతని స్నేహితుడు పి శేషసాయి ప్రసాద్ వాహన తనిఖీల్లో చిక్కారు. వీరు ఇద్దరూ విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులను దుర్వినియోగం చేసి, రోడ్డు మీద రచ్చ చేశారు.శనివారం రాత్రి 1.30 గంటల సమయంలో బంజారా హిల్స్ ట్రాఫిక్ పోలీసులు రోడ్ నంబర్ 2 వద్ద డ్రంక్ డ్రైవింగ్ తనిఖీలు చేస్తున్నారు. ఒక కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. 200 మీటర్ల దూరంలో ఉన్న తనిఖీ పాయింట్ వద్దకు రాకముందే వాహనాన్ని నిలిపివేశారు. ఆ కారులో ఓ మహిళ కూడా ఉంది. అప్పుడు అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు అనుమానం వచ్చి వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. తరువాత, కారు పాయింట్ వద్దకు రాగానే, ట్రాఫిక్ పోలీసులు సిద్ధార్థ్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేసేందుకు ప్రయత్నించగా, సిద్ధార్థ్ మాత్రం తాను వాహనం నడపలేదని, అతని స్నేహితుడు ప్రసాద్ ముందుకొచ్చి పోలీసులతో వాదనకు దిగాడు. స్థానిక ట్రాఫిక్ పోలీసులు బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించడంతో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలి లోని ఒక పబ్‌లో మద్యం సేవించి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లపై వారి సంస్థలకు అప్పట్లో పోలీసులు లేఖలు కూడా రాశారు. ఈ సంఘటనలో మరొకసారి మద్యం సేవించి వాహనం నడపాలంటే భయపడేలా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా సంస్థ యాజమాన్యానికి పోలీసులు లేఖలు రాశారు.

# ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!



హైదరాబాద్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత ప్రజల గొంతు కోశారని ధ్వజమెత్తారు. తెలంగాణకు వస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని ఓ ప్రకటనలో సూచించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు.. ఇలా సమాజంలో అన్ని వర్గాలను వంచించారని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలంటూ ఊదరగొట్టి.. వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. ఏడాదిలో కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంత ఉన్నాయన్నారు.

# తెలంగాణలో మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్



సదాశివపేట,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం జెఏసి మెరుపు ధర్నా చేయాలని పిలుపునివ్వడం జరిగనది. ధర్నాలో పాల్గొనకుండా తాజా మాజీ సర్పంచులను ప్రభుత్వం ఎక్కడికి అక్కడ ముందస్తు అరెస్టులు ఉదయం 5గం?లనుండి చేయడం జరిగినది. ఈ సంధర్బంగా అరెస్ట్ అయిన తాజా మాజీ సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, పెద్ద గొల్ల శ్రీహరి, కుమార్ లు మాట్లాడుతూ ఇలా అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు అని, ఎన్నో ప్రయాసలు పడి గ్రామ అభివృద్ధికి సహకరిస్తే ప్రభుత్వం మారగానే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం తగదని, చాలా మంది సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేసారని వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో లక్షల కోట్లు దోచే కార్యక్రమం పెట్టుకున్నారని, కాని మా బిల్లులు మాత్రం చెల్లించట్లేదని మొర పెట్టుకున్నారు. మాకు చెల్లించాల్సిన నిధులు గత ప్రభుత్వం ట్రెజరీలో ఉంచితే ఆ డబ్బులన్ని మంత్రుల ఖాతల్లోకి బదిలీ చేశారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, కుమార్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

---

# ధర్నాకు బయలుదేరిన మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు




హత్నూర,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేసి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ చలో హైదరాబాద్ ధర్నాకు బయలుదేరిన వివిధ గ్రామాల మాజీ సర్పంచులను హత్నూర పోలీసులు ముదస్తూ అరెస్టు చేశారు.గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో అప్పుల పాలయ్యామని ప్రభుత్వానికి మొర పెట్టుకుందామంటే పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం ఎంతవరకు సమంజసమని మొండిపడ్డారు. అరెస్ట్ అయిన వారిలో రామచంద్రారెడ్డి, మచ్చ నరేందర్, నవీన్ గౌడ్, సుధాకర్, ఉన్నారు.

---

# ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభం

**- ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తున్నాం**
**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**




నర్సాపూర్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ లో ఐదు బెడ్లతో నూతన డయాలసిస్ కేంద్రం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు పాల్గొన్నారు. ఐసీయూ, ఎన్ డి సి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ. 50.00 లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించారు. నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుంది ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ – 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం రోగులు 22 మందిబీ నర్సాపూర్–7, కౌడిపల్లి–5, కుల్చారం మండలం – 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారానికి 3 సార్లు : 14 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లుగా వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖ లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు. మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు, అనంతరం కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు.

---

# నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం ప్రారంభం



కౌడిపల్లి,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలో మహమ్మద్ నగర్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మహమ్మద్ నగర్ పిఎసిఎస్ అధ్యక్షుడు బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# 16వ సారి బి నెగిటివ్ రక్త దానం

**- మానవత్వం చాటుకున్నా రమేష్ పల్నాటి**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి లకు సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రిలో అత్యవసరంగా సోమవారం బి నెగిటివ్ రక్త దానం చేసి కలెక్టరేట్ ఉద్యోగి రమేష్ పల్నాటి మానవత్వం చాటుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, రోగిని పరీక్షించిన డాక్టర్ రక్తం తక్కువ ఉన్నందున్న రక్తం అవసరం అని చెప్పడంతో కుటుంబ సభ్యుడు నాగభూషణం వెంటనే రమేష్ పల్నాటి కి ఫోన్ చేయగానే తను రక్త దానం చేస్తానని వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రి బ్లడ్ బ్యాంకు చేరుకొని 16వ సారి బి నెగిటివ్ రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తను రక్త దానం చేయడం 16 వ సారి అయినా ఆరోగ్యంగా ఉన్నానని తెలిపారు. ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒక్కసారి రక్త దానం చేస్తే శారీరంలో కొత్త రక్తం చేరి మరింత ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని ని తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్త దానం చేయడానికి తను సిద్ధంగా ఉన్నానని తెలియ జేశారు. ఆపద సమయంలో రక్త దానం చేసిన రమేష్ పల్నాటికి కుటుంబ సభ్యులు నాగభూషణం, బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షులు బంగారు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

---

# భూగర్భ జల పరిరక్షణపై అవగాహన సదస్సు



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మండల పరిధి లోని ఫసల్ వాది గ్రామంలోని ఉదయం 10:30 గంటలకు ఫసల్ వాది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో విజన్ సంస్థ సహకారంతో భూగర్భ జల పరిరక్షణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భూగర్భ జల శాఖ హైడ్రాలజిస్ట్ డాక్టర్ సంతోష్, సూపరింటెండెంట్ అనిల్ కుమార్, అతిధులుగా మండల విద్యాధికారి విద్యాసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యేద్ వహీద్, గ్రామపంచాయతీ సెక్రటరీ, అమ్మబడి ఆదర్శ కమిటీ లక్ష్మి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ హైడ్రోలోజిస్ట్ మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత విద్యార్థుల్లో కల్పించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వివిధ పద్ధతుల ద్వారా భూగర్భ జలాలు పెంచాలని నీటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వర్షము ద్వారా వచ్చే నీటిని వడిసిపెట్టి ఇంకింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ సిబ్బంది శరత్ కుమార్, యాదగిరి, మహేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# కాంట్రాక్ట్ ఉద్యోగులకూ ఇక రెగ్యులర్గా జీతాలు..!!

**- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో వేతనాల కోసం నూతన విధానం**
**- మంత్రి ఆదేశాలతో ఆర్థిక శాఖకు చేరిన ఫైల్**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : పంచాయతీరాజ్, గ్రామీణ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ఉద్యోగులు, సిబ్బందికి ఇక ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే రెగ్యులర్గా జీతాలు అందనున్నాయి. ఈ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది వేతనాలకు సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. పీఆర్, ఆర్ డీ శాఖల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమంది ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు.? వారికి వేతనాల రూపంలో ఎంత చెల్లిస్తున్నారనే వివరాలు సేకరించాలని సూచించారు. వారికి నెలనెలా జీతాలు అందేలా నూతన విధానం తీసుకురావాలని ఆదేశించడంతో. అధికారులు ఆ దిశగా కసరత్తు చేశారు. ఉద్యోగుల లిస్ట్ ను సిద్ధం చేసి ఫైలుని ఆర్థిక శాఖకు పంపించారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం లభిస్తే ఉద్యోగులు, సిబ్బందికి నెలనెలా వేతనాలు అందనున్నాయి. 92 వేల మందికి లబ్ధి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఉపాధి హామీ పథకంలో వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో వేలాది మంది పనిచేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, ఈజీఎంఎం, ఎస్ ఆర్ డీఎస్, సీఆర్ డీ, ఎస్ బీఎం, సోషల్ ఆడిట్, స్వచ్ఛ భారత్ మిషన్ , మిషన్ భగీరథ, పీఆర్ ఇంజినీరింగ్, తదితర విభాగాల్లో హెచ్ఆర్ మేనేజర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆఫీస్ స్టాఫ్, సెర్ప్, వీఏవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు గా వివిధ హోదాల్లో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. మొత్తం 15 నుంచి 20 విభాగాల్లో దాదాపుగా 92 వేల మంది ఉద్యోగులు ఉంటారు. వీరికి ప్రతినెలా వేతనాల రూపంలో రూ.117 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. బడ్జెట్ కేటాయింపులప్పుడే వీరి జీతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాల్సి ఉంది. కాగా, వివిధ పథకాల అమలు, జీతాలు ఒకే ఖాతా కింద నిర్వహిస్తుండడంతో అవసరాన్ని బట్టి నిధులు మళ్లిస్తున్నారు. దీంతో జీతాలు చెల్లింపునకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు పథకాల అమలు, జీతాల కోసం వేర్వేరుగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. దీంతోపాటు క్షేత్ర స్థాయిలో మాన్యువల్ గా చెల్లింపుల ప్రక్రియ కాకుండా ఆన్ లైన్ లో ఏకకాలంలో సిబ్బందికి చెల్లింపులు జరిగేలా పీఆర్, ఆర్డీ శాఖలు నూతన విధానాన్ని అవలంభించనున్నాయి. దీంతో ప్రభుత్వ ఉద్యోగాల మాదిరిగానే ప్రతినెలా మొదటి తారీఖునే వీరికి జీతాలు అందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఫైల్ ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నది. దీనికి ఆర్థిక శాఖ, ప్రభుత్వం ఆమోదం ముద్ర వేస్తే వేలాది మంది ఉద్యోగులు, సిబ్బంది కుటుంబాల్లో వెలుగులు నిండనున్నాయి.

# ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ కార్మికులు ఉద్యోగులపై అధికారుల కక్షపూరిత వేధింపులు ఆపాలి

- ఆర్టీసీ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ కండక్టర్స్, డ్రైవర్స్ మరియు ఇతర ఉద్యోగులను డిపో మేనేజర్స్,సిఐలు కక్షపూరితంగా వేధిస్తూ మెమొలు ఇస్తూ ఏకపక్షంగా సస్పెన్షన్ సర్వీస్ రిమూవ్ లు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. వీటిని వెంటనే ఆపాలని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ కార్మికులకు ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కేవీపీఎస్) జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలో జహీరాబాద్ సంగారెడ్డి నారాయణఖేడ్ బీహెచ్ఈఎల్ ఆర్టీసీ బస్సు డిపోలో కండక్టర్లు డ్రైవర్లు డిపోలో పనిచేస్తున్న మెకానిక్లు ఇతర సిబ్బంది నిరంతరం ఆర్టీసీ సేవలందిస్తున్నారు. డిపో మేనేజర్స్, సిఐ లు పని ఒత్తిడి పెంచుతూ, అనవసరం అయినా విషయాలపై ఉద్యోగులను వేదిస్తున్నారు. డ్యూటీ సమయంలో పడుతున్న ఇబ్బందులను పై అధికారులకు చెప్పిన, మీడియాతో మాట్లాడిన, సోషల్ మీడియాలో పెట్టిన ఉద్యోగం నుండి ఎలాంటి విచారణ లేకుండా రిమూవ్ చేస్తున్నారు. మెదక్ రిజియాన్ పరిధిలో ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్తే నేను ఐఏఎస్ అధికారులు చెప్పితేనే వినను కింది స్థాయిలో ఉద్యోగులు మీరు చెప్పితే వినాలా ? అంటూ సాటి ఉద్యోగులతో అవమానకరంగా మాట్లాడడం సరైనది కాదు. ఆర్ఎం, డిఎం, సీఐ లు కలిసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధించి, ఉద్యోగం నుండి తొలగిస్తూన్నారు. వెంటనే వారి వైఖరి మార్చుకోవాలని లేని యెడల జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు మహేష్, జయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు, చంద్రశేఖర్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాటన్ మిల్లులో సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





సదాశివపేట,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ రోడ్, వెంకటేశ్వర కాటన్ మిల్లులో టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సిసిఐ కేంద్రాన్ని సోమవారం నాడు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన్న, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, రైతు, సోదరులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్




రాయికోడ్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం జెఎసి మెరుపు ధర్నా చేయాలని పిలుపునివ్వడం జరిగిందని ధర్నాలో పాల్గొనకుండా తాజా మాజీ సర్పంచులను ప్రభుత్వం ఎక్కడికి అక్కడ ముందస్తు అరెస్టులను ఉదయం 5గంటల నుండి చేయడం జరిగిందని రాయికోడ్ మండలతాజా మాజీ సర్పంచ్ లు అన్నారు.. ఈ సంధర్బంగా అరెస్ట్ అయిన వారు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని,ఎన్నో ప్రయాసలు పడి గ్రామ అభివృద్ది కి సహకరిస్తే ప్రభుత్వం మారగానే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం తగదని,చాలా మంది సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేసారని వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో లక్షల కోట్లు దోచే కార్యక్రమం పెట్టుకున్నారని, కాని మా బిల్లులు మాత్రం చెల్లించట్లేదని మొర పెట్టుకున్నారు.మాకు చెల్లించిల్సిన నిధులు గత ప్రభుత్వం ట్రెజరీ లో ఉంచితే ఆ డబ్బులన్ని మంత్రుల ఖాతల్లోకి బదిలీ చేశారని తెలిపారు.వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు ప్రవీణ్, పుర హన్మంత్, శంకర్,కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పొగాకు వినియోగంకు దూరంగా ఉండాలి




హత్నూర,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : పొగాకుతో తయారయిన వస్తువులను మనిషి ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరమని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బస్టాండ్ పరిసరాల దగ్గర, గ్రామ పంచాయతీ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు మనిషి వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ పొగాకు వల్ల జరిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటివి ఉపయోగించరాదన్నారు. వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోస మరియు గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200 లు జరిమానా కూడా విధిస్తామన్నారు. దేవాలయాల పాఠశాలల పరిసర ప్రాంతాలలో ఉత్పత్తుల అమ్మకం నిషేధం విద్యాలయాల చుట్టూ ఎవరైనా పొగా ఉత్పత్తి అమ్మినచో జరిమానా విది చాడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశం, లక్ష్మణ్ గౌడ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా కార్యదర్శి గా నర్సమ్మ




మెదక్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సీపీయం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి గా కే. నర్సమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మెదక్ లో సిపిఎం కార్యాలయం లో ఆమె కమిటీని వెల్లడించారు. నవంబర్ 2,3 తేదీలలో తూప్రాన్ పట్టణంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా 15 వ మహాసభలు జయప్రదంగా ముగిశాయని నర్సమ్మ తెలిపారు. మహాసభల సందర్భంగా 15 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఏ.మల్లేశం, కె.మల్లేశం, బి.బస్వరాజు, ఏ.మహేందర్ రెడ్డి, బి.బాలమని ఎన్నికయ్యారు. కె.నాగరాజు, కె.బాగయ్య, సంతోష్, డి .మల్లేశం,అబ్బాస్, అనుష, ప్రవీన్ కుమార్, అజయ్ కుమార్ మరొక్కరు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా 18 రకాల తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మహిళల పై వేధింపులు ఆపాలన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు కూలి పెంచాలని, భూమి పంచాలన్నారుకార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడులను రద్దు చేయాలని, వేతనాల కోడ్ రద్దు, వేతనాలు అక్యుపేషన్, ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్, సామాజిక భద్రత ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని, కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలుచేయాలని, పరిశ్రమల్లోస్తానికులకు ఉపాధి కల్పించాలని, వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలనన్నారు. దళితుల పై దాడులు ఆపాలన్నారు. ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గారెంటీల హామీలకు పోరాటం చేయాలనీ డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని మహాసభ తీర్మానం చేసిందన్నారు. భవిష్యత్తులో మహాసభలో తీసుకున్న తీర్మానాల అమలుకోసం ,ప్రజా,కార్మిక సమస్యల కోసం పోరాటాలు చేస్తామన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- రైస్ మిల్లర్స్ అండర్ టేకింగ్ త్వరితగతిన అందజేయాలి
- కొనుగోలు సమస్యలతో రైతులెవరు రోడ్లమీదకు రావద్దు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ

మెదక్ ,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో సోమవారం ధాన్యం కొనుగోలు, మిల్లర్స్ అండర్ టేకింగ్, డిఫాల్ట్ మిల్లుల సమస్యలు సమస్యలపై అధికారులతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు కొనుగోలు సమస్యలతో ఎటువంటి ఇబ్బందులు పడకూడదని రైస్ మిల్లర్స్ అండర్ టేకింగ్ త్వరితగతిన సబ్మిట్ చేసి ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం మన జిల్లాలో దిగుమతి సాధ్యం కాదు కాబట్టి బయట జిల్లాలకు పంపించేలా అధికారులు మంత్రివర్యులు దృష్టికి తీసుకుపోగా సంబంధిత కమిషనర్ తో సంప్రదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు డిఫాల్ట్ మిల్లులకు సంబంధించి, అన్ ఫాల్ట్ బియ్యం పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని 25% బ్యాంకు గ్యారంటీ ఇప్పించాలని, మంత్రివర్యులకు ఈ సమావేశంలో మిల్లర్లు వినతి పత్రం సమర్పించారు. మంత్రివర్యులు 10% బ్యాంకు గ్యారంటీ ఇచ్చేలా సంబంధిత నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రివర్యులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారులు, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డీఎస్ఓ సురేష్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటకలో వాలీబాల్ టోర్నమెంట్ లో సత్తా చాటిన సంగారెడ్డి వాలీబాల్ రెబల్ స్టార్స్





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : కర్ణాటక రాష్ట్రంలో కులబురిగి జిల్లా చించోలిలో జరిగినటువంటి వాలీబాల్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా వాలీబాల్ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నుంచి రెబల్స్ స్టార్స్ గా నిలిచారు. సంగారెడ్డి జిల్లా వాలీబాల్ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచినా వారి పేర్లు 1. ఆదిల్ పాషా క్యాప్టెన్, 2. తరుణ్, 3. సోహెల్, 4. పవన్, 5. మధు, 6. మహేష్, 7. సాయి. పూర్తి వివరాల్లోకెళ్తే చించోలిలో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన ఈ టోర్నమెంట్ లో 30 టీములు పాల్గొన్నాయి. అయితే రసవత్తరంగా సాగిన ఈ టోర్నమెంట్ లో నాలుగవ తేదీ ఉదయం 4 గంటల వరకు జరిగిన ఈ వాలీబాల్ పోరాటంలో తెలుగువారు హౌరా అనిపించే విధంగా సత్తా చాటి అన్ని టీ ములను ఓడించి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని కాపాడి సంగారెడ్డి జిల్లా ప్రజల హృదయాలను దోచుకుని ప్రథమ బహుమతి అందుకొని 25 వేల రూపాయలు నగదు గెలుచుకొని తెలుగు వారిగా తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా రెబల్ స్టార్స్ గా నిలిచారు. ఎంతైనా వీళ్ళకి సంగారెడ్డి జిల్లా ప్రజలు హ్యాట్సాఫ్ అని అనడమే కాకుండా పక్క రాష్ట్రంలో గెలిచి మన తెలంగాణ రాష్ట్ర ప్రజల పేరు నిలబెట్టారని అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ టోర్నమెంట్లో 30 టీములు పాల్గొనగా ఇందులో పెద్దమ్మ బహుమతి సంగారెడ్డి జిల్లా వాలీబాల్ టీం కెప్టెన్ అది భాషకు ప్రథమం బహుమతి అందగా, ద్వితీయ బహుమతి వికారాబాద్ జిల్లాకు చెందిన వాలీబాల్ టీం కెప్టెన్ మేష్ పదిహేను వేల రూపాయలు ద్వితీయ బహుమతి పొందడం హర్షణీయ దగ్గ విషయం. ఎందుకంటే ప్రథమ ద్వితీయ బహుమతులు పొందడం మన తెలంగాణ రాష్ట్రానికి రెండు టీంలు అనే తెచ్చాయి. మన రేవంత్ సర్కార్ క్రీడా విషయంలో ప్రతి ఒక్కరికి ఇలా సహకారం అందిస్తే రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా ఒలంపిక్ క్రీడల్లో కూడా మంచి పేరు ప్రఖ్యాతి కాంచి మన తెలంగాణకు బంగారు పతకాలు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వీరి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కబడ్డీ వాలీబాల్ వంటి టీమ్లకు నిధులు కేటాయించి వారికి సహకరించి వారిని ఉత్తేజపరిచి వాళ్ళలో ఉన్న ప్రతిభను గుర్తించి వాళ్లకు సహకరించి ప్రపంచవ్యాప్తంగా వారికి మంచి గుర్తింపు తీసుకువచ్చే విధంగా సహకరించి మన తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని రేవంత్ సర్కారుకు తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.

---

# లక్ష రూపాయల ఎల్ ఓ సీ అందజేత



కౌడిపల్లి,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : నిన్న కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వెంకగోనీ పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో పై చికిత్స కోసం ఒక లక్ష రూపాయల ఎల్. ఓ.సీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సుహాసిని రెడ్డి ప్రమాణ స్వీకారం

**- శుభాకాంక్షలు తెలిపిన రాయిలాపూర్ మాజీ సర్పంచ్ శేఖులు**




కౌడిపల్లి,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చే శారు. ఈ సందర్భంగా రాయిలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కుర్మ శేఖులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

---

# మెట్రోరైలును సంగారెడ్డి వరకు పొడిగించాలి

**- మియపూర్ నుండి పటాన్చెరు వరకు మెట్రోరైలు ప్రకటనకు సీపీఎం హర్షం**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**


సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : మెట్రోరైలును సంగారెడ్డి వరకు పొడిగించాలని సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మియపూర్ నుండి పటాన్చెరు వరకు మెట్రోరైలు వేస్తామని ప్రకటన చేయడంను సీపీఎం సంగారెడ్డి జిల్లా కమిటీ తరుపున హర్షం వ్యక్తం చేశారు. మియపూర్ నుండి సంగారెడ్డి వరకు మెట్రోరైలును వేయాలని జిల్లాలో మొదట పోరాటం చేసింది సీపీఎం పార్టీ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో పటాన్చెరు నుండి సంగారెడ్డి వరకు వందలాది మందితో గతం లో సీపీఎం పాదయాత్ర చేసింది అని అన్నారు. సీపీఎం పోరాటం ఫలితంగా పటాన్చెరు వరకు మెట్రో వచ్చినదని అన్నారు. సంగారెడ్డి వరకు మెట్రో వచ్చే వరకు సీపీఎం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ పోరాటంలో ప్రజలు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య, ఏ .మాణిక్యం ,యం.నర్సింలు జిల్లా నాయకులు శ్రీనివాస్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ**





మెదక్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మెదక్ గ్రంథాలయ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డి ని ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి , మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో కలిసితో కలిసి మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గ్రంథాలయ చైర్మన్గా చిలుముల సుహాసిని రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. పుష్పగుచ్ఛాలతో శాలువాలతో మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసిని రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసిని రెడ్డి వారికి మంత్రివర్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనని చెప్పారు. మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు. ప్రతి వ్యక్తి అమ్మాయిలే గాని అబ్బాయిలు గాని, జీవితంలో మిమ్మల్ని ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్ఫోన్లకు బానిసలు అయ్యి పుస్తకాలు చదివేవారు కనపడటం లేదని, ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యానని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటున్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావన నాలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందని చెప్పారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ పుత్రుడు కావాలనదే నా తపన అని లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలి అని అన్నారు. రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే నా భవిష్యత్తు నా కుటుంబం నా పిల్లల భవిష్యత్తు రాబోవు ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతి లో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు. అలాంటి మార్పుకు పునాది పుస్తకం అని చెప్పారు. సి ఎస్ ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మన లైఫ్ లైబ్రరీలో చదువుకోవడానికి ఉంచుతున్నామన్నారు మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్దిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మన పిల్లలకుతెలియపరచాలన్నారు ఐదు శాతం లిటరసీ అంటే ఏ పరిస్థితుల్లో ఉన్నాం అనే విషయాన్ని కొస్తే, ఈ అంశంలోమార్పు సత్తరించుకోవాలన్నారు.ధర్మం, న్యాయం, తిరుగుబాటు చేసే శక్తి ఉండే మనలో ఆనాటి రాచరిక వ్యవస్థ ఏ రాజైన ఎవరైనా ప్రజాస్వామ్య ప్రజలను గొంతు నొక్కే పరిస్థితి చేస్తే కచ్చితంగా సమాజంలో తిరుగుబాటు బయటికి వస్తుంది అని చెప్పారు. లైబ్రరీ మూమెంట్ జర్నలిస్టు ప్రధాన పాత్ర పోషించారు అని అన్నారు. 77 స్వతంత్ర ఉద్యమంలో మన తెలంగాణ ఉద్యమం ప్రాంత ప్రీతి, భాషా ప్రీతి, దేశ ప్రీతి సిద్ధాంత రూపంలో మార్చుకుని సమాజాన్ని ముందుకు నడిపించేది 10% ధర్మాన్ని 10% విప్లవాన్ని 10% తిరుగుబాటుతనాన్ని సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర కూడా 10%. ప్రస్తుత సమాజంలో 10% అనేది తగ్గుతుందని ఆందోళన ఎందుకంటే మనలో స్వార్థం పెరుగుతుంది సమాజంలో అవసరాలు మారుతున్న ఆలోచన విధానం సమాజ మార్పులు భావజాలాలు సభవాన్ని సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్రచ్చును స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారని చెప్పారు. గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శాసనసభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

---

# యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**- మాదిరి పృథ్వీరాజ్**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ఎంతో వైభవంగా ముగిసిన యంపీఆర్ ఫ్రెండ్లీ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన మురళి టీమ్ కి మరియు రన్నర్స్-అప్ గా నిలిచిన మనోహర్ టీమ్ కి యువతకు మార్గనిర్దేశకుడినై ముందుకు నడుస్తానన్న మదిరి ప్రిథ్వీరాజ్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న అందరి కృషి, క్రీడాస్ఫూర్తి, మరియు సహకారం చాలా అద్భుతం. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి సభ్యునికి ధన్యవాదాలు తెలియ జేశారు.

# మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న నీలం మధు



మెదక్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమితులైన చిలుమల సుహాసిని రెడ్డి గారి ప్రమాణస్వీకారోత్సవం లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సుహాసిని రెడ్డి గారికి మెదక్ జిల్లా పరిధిలోని గ్రామాలలో నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. పుస్తకాలే విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాల ఏర్పాటుతో విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులోకి వచ్చి విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజీ రెడ్డి,మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూం రెడ్డి, శేష సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలోనే ప్రజా వాణి ద్వారా సమస్యల పరిష్కారం



రాయికోడ్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల కేంద్రంలోనే ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉన్న మండల స్థాయిలోనే పరిష్కరించబడుతాయని ఈ యొక్క అవకాశన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రభాకర్, రాంచందర్, ధరణి ఆపరేటర్ లు సంపత్, సుధాకర్ మరియు రెవిన్యూ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

మెదక్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేస్తున్నారన్నారు. ఇదే రకంగా గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సమస్యల పైన ఎవరిని సంప్రదించాలి ఏ చట్టం ప్రకారం తమకు న్యాయం జరుగుతుందో తెలియని ప్రజలకి ప్రతీ నెల చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించి... క్షేత్ర స్థాయిలో వారి సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 59 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి- 20, రుణమాఫీ -03, డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి-10, ఇతర సమస్యలు - 26 దరఖాస్తులు ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా పెద్దాపురం దుర్గయ్య, హిరాలాల్**





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులుగా కిష్టయ్య, కుర్రి చంద్రశేఖర్ ఆద్వర్యంలో పట్టణం లోని ఎస్టీ ఆంథోనీ స్కూల్ ఆవరణంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పెద్దాపురం దుర్గయ్య ను జడ్పీ ఎచ్ ఎస్ పెద్ద చెల్మెడ పాఠశాల కు చెందిన ఉపాధ్యాయులను మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా హీరాలాల్ జడ్పీ ఎచ్ ఎస్ మార్ది పాఠశాల ఉపాధ్యాయులు, గౌరవ అధ్యక్షులుగా లక్ష్మణ్ జడ్పీ ఎచ్ ఎస్ కొతలాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు అడిషనల్ ప్రధాన కార్యదర్శి గా బిట్టు వసంత్ కుమార్ ఎంపీపీఎస్ బొడశేట్ పల్లి ఉపాధ్యాయులు కోశాధికారి గా ధర్మ జడ్పీ ఎచ్ ఎస్ ఖాదిరాబాద్ పాఠశాల ఉపాధ్యాయులు అసోసియేట్ అధ్యక్షులు గా శ్రీనివాస్ చిరాగపల్లి,మన్నే అనిల్, మార్కండేయనగర్, రాములు బీబీపేట్, మొగులయ్య, కొర్పోల్, మల్లేశం,కొండారెడ్డి పల్లి ఉపాధ్యక్షులు గా కళింగ సురేష్ బాబు, బాబీలగామ రాజు, జీర్లపల్లి సుధాకర్, బర్దిపూర్ మహిళా ఉపాధ్యక్షులు జ్యోతి, నిర్మల అన్నసాగర్ మహిళా కార్యదర్శులుగా గల్ల సంతోషమ్మ, కంకోల్ సుశీల, గొంగళూరు కార్యదర్శులు గా థౌర్య నాయక్, నాగారం యాదగిరి, మక్త అల్లూర్ ప్రదీప్, మునిదేవునిపల్లి సాంకేతిక కార్యదర్శి. గోపాల్ సింగీతం ఎన్నికయ్యారు.

# పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోండి



జోగిపేట,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆందోల్ తహశీల్దార్ విష్ణు సాగర్ ఓ ప్రకటనలో కోరారు. 2021 నవంబర్ 1 నాటికి డిగ్రీ లేదా తత్సమానమైన విద్యను పూర్తి చేసిన వారు ఫారం-18 ద్వారా పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతిసారి ఓటరు లిస్టును కొత్తగా తయారు చేస్తారని, కావున గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా తిరిగి కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించి గడిచిన ఆరు సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాలపాటు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన టీచర్లు ఫారం-19 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. మంగళవారం నాటికి ఆందోల్ మండలానికి సంబంధించి 375 మంది పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అప్లికేషన్స్ పెట్టుకున్నట్లు తెలిపారు. నవంబర్ 6 వరకు అప్లికేషన్స్ స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజావాణికి 46 ఫిర్యాదులు - సమస్యలపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు ఆదేశాలు





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజా రాణి ,లకు విన్నవించారు . తమ సమస్యల పై తక్షణ పరిష్కారాలు చూపాలని అర్జీలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు హాజరైయ్యారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు . తమ సమస్యలను వివరంగా వినిపించిన ప్రతి ఫిర్యాదుదారుని, వారి అర్జీలను ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఫిర్యాదులు అన్‌లైన్ లో నమోదు చేయడం, వాటిని పర్యవేక్షించడం , సకాలంలో పరిష్కరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రతి శాఖల పరంగా ,వారికి చెందిన ప్రతినిధులైన అధికారులు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని, పెండింగ్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా, ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు, అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఏ శాఖ అయినా తమకు సంబంధించిన సమస్యలపై సత్వరమే స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు .ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర సమావేశానికి అధిక సంఖ్యలో తరలి రండి

జోగిపేట్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : డిసెంబర్ 10న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరగబోయే రాష్ట్ర సమావేశానికి మెదక్ సంగారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో 200 మందిని తరలించాలని మహాసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ తెలిపారు. మెదక్ పట్టణంలో జరిగిన సమావేశంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రఉమెన్ రైట్స్ ఫెడరేషన్ ప్రజ సమస్యలపై నిరంతరం పనిచేస్తుందని డిసెంబర్ 10న జరిగే రాష్ట్రస్థాయి సమావేశానికి అన్ని జిల్లాల నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని ప్రతి జిల్లా నుండి 200 మంది వరకూ తప్పనిసరిగా వచ్చేలా చూసే బాధ్యత జిల్లా అధ్యక్షులు అన్నారు. రవీంద్రభారతిలో జరిగే ఈ సమావేశాన్ని ప్రతి ఒక్కరు దిగ్విజయం చేయాలని కోరారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com